# చింతకుంటలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన - ఎమ్మెల్యే పోచారం






**బాన్సువాడ,డిసెంబర్ 21(డిడి9 వార్త):** మోస్రా మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో చింతకుంట క్రికెట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిజామాబాద్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ టోర్నమెంట్‌ను చింతకుంట క్రికెట్ బోర్డు ఛైర్మెన్ ఎండీ ఆరీఫ్ ఆధ్వర్యంలో, చింతకుంట సర్పంచ్ వంగ నీలిమ సాయ గౌడ్, ఇస్మాయిల్ సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా క్రికెట్ బోర్డు సభ్యులను పోచారం శ్రీనివాసరెడ్డి అభినందించారు.ప్రారంభ కార్యక్రమంలో ఇరు జట్ల కెప్టెన్ల సమక్షంలో టాస్ వేసి తొలి మ్యాచ్‌ను ప్రారంభించారు. జిల్లా



స్థాయిలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచే జట్టుకు మొదటి బహుమతిగా రూ. 33,333/- మరియు రెండవ బహుమతిగా రూ. 15,555/- నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు

# విజయవంతమైన లోక్ అదాలత్ ఎజడ్జి కుంభ సందీప్




**బజార్ హత్నూర్, డిసెంబర్ 21(డిడి9న్యూస్):** ఆదిలాబాద్ జిల్లా బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఆదివారం రోజు నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంలో భాగంగా సుమారు సిసి కేసులలో రూపాయలు 84000, సిసి ఏక్సైజ్ 38 కేసులలో రూపాయలు 19,5000 సమ్మరి ట్రయల్ కేసులలో రూపాయలు 646500 లు మొత్తం 789 కేసులను పరిష్కారం చేశారు. ఇందు కోసం రూపాయలు 925500 జరిమానాలు విధించినట్లు జడ్జి కుంభ సందీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిపి శ్రీధర్, ఏజిపి పంద్రం శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్ రావ్ దేశ్ పాండే, బెంచ్ సభ్యులు కే.సుభాష్, అంగద్ కేంద్రే,రూపేందర్ సింగ్, ఆడెపు హరీష్, కుమ్మరి విజయ్ కుమార్,దమ్మాపాల్, ఎట్టం రాములు యాదవ్,కోర్టు సిబ్బంది, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# బోధనలో అర్ధరాత్రి దొంగల బీభత్సం

- రెండు నగల దుకాణాల్లో భారీ దోపిడీ




**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 21(డీడీ9 వార్త) :**
బోధన్ పట్టణంలో శనివారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. గుర్తుతెలియని దుండగులు రెండు నగల దుకాణాల తాళాలు పగులగొట్టి పెద్ద మొత్తంలో బంగారం, వెండి ఆభరణాలను అపహరించుకుపోయారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే... బోధన్ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఎదురుగా ఉన్న రెండు బంగారు, వెండి దుకాణాలను దొంగలు లక్ష్యంగా చేసుకున్నారు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చిన నలుగురు దుండగులు.. తొలుత నిఘా నేత్రాలను పక్కకు మళ్లించి ఆధారాలు దొరక్కుండా జాగ్రత్త పడ్డారు. అనంతరం షట్టర్ల తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. దుకాణ యజమానులు అందించిన ప్రాథమిక సమాచారం ప్రకారం.. శివ గోల్డ్ షాప్ నుండి 30 తులాల బంగారం, 10 కిలోల వెండి మరియు 80 వేల రూపాయల నగదు అపహరణకు గురైంది. నూతన ప్రగతి షాప్ నుండి 4 తులాల బంగారం, 6 కిలోల వెండి మరియు 20 వేల రూపాయల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. చోరీ జరిగిన తీరును గమనిస్తే.. దుండగులు ముఖాలకు ముసుగులు, చేతులకు తొడుగులు ధరించి పక్కా ప్రణాళికతో ఈ దోపిడీకి పాల్పడినట్లు తెలుస్తోంది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పట్టణంలో రాత్రి వేళల్లో గస్తీని మరింత పెంచాలని



నిందితులను త్వరగా పట్టుకోవాలని స్థానిక వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు.

# గాదె ఇన్నారెడ్డి అరెస్ట్, 14రోజుల రిమాండ్.




**జనగామ జిల్లా :** మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్నందుకు అరెస్ట్ చేసిన ఎన్ఐఏ అధికారులు జనగామ జిల్లా జాఫర్‌ఘడ్ మండల కేంద్రంలో అరెస్ట్.. హైదరాబాద్‌కు తరలింపు.యూఏపీఏ చట్టం కింద కేసులు నమోదు.అనంతరంగాదె ఇన్నారెడ్డికి 14 రోజుల రిమాండ్.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పును నిరసిస్తూ కాంగ్రెస్ ఆందోళన



**బాన్సువాడ,డిసెంబర్ 21(డిడి9 వార్త):**
ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం బాన్సువాడ పట్టణంలోని మహాత్మా గాంధీ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు ఈ కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఉపాధి హామీ భావన గాంధీ సిద్ధాంతాల నుంచే వచ్చిందని, యూపీఏ ప్రభుత్వ హయాంలో 2005లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు.గాంధీ పేరును తొలగించడం రాజకీయ చర్యగా అభివరి?స్తూ, పథకానికి మునుపటి పేరును తిరిగి పెట్టేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వాట్సాప్ యూజర్లకు సజ్జనార్ వార్నింగ్ ‘ఘోస్ట్ పేయిరింగ్’ స్కామ్‌కు జాగ్రత్త!”



**హైదరాబాద్ :** నగర ప్రజలకు, ప్రత్యేకంగా వాట్సాప్ వినియోగదారులకు వరుసగా సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యలో పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక హెచ్చరిక జారీ చేశారు.వాట్సాప్‌లో “%ఎవవొా% మీ ఫోటో చూశారా?” అంటూ ఏదైనా సందేశం వస్తే అది ఎవరినుంచి వచ్చినా సరే ఏ పరిస్థితుల్లోనూ క్లిక్ చేయొద్దని ఆయన స్పష్టం చేశారు.సాధారణంగా మనకు తెలిసిన వారి పేరు, %ఞూ% కనిపిస్తే నమ్మేసే మనస్తత్వాన్ని దొంగలు ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. ఈ తరహా లింకులు “ఘోస్ట్ పేయిరింగ్” స్కామ్ భాగమని సజ్జనార్ వివరించారు.లింక్‌ను ఓపెన్ చేస్తే నకిలీ %ఔష్ట్రఞ్రూజూజూ ఔవఎ% లాగిన్ పేజీ తెరుచుకుంటుంది. అక్కడ వివరాలు ఎంటర్ చేస్తే అకౌంట్ హ్యాకర్ల చేతుల్లో పడిపోతుంది. తర్వాత ఆ హ్యాకర్లు యూజర్ పేరుతో ఇతరులకు మెసేజ్‌లు పంపిస్తూ డబ్బు దోచుకునే మోసాలకు పాల్పడతారు.సజ్జనార్ కీలక సూచనలు: తెలియని లేదా సందేహాస్పద లింకులు ఎప్పుడూ క్లిక్ చేయవద్దుతెలిసిన వారినుంచి వచ్చినా కూడా ముందుగా కాల్ లేదా వెరిఫికేషన్ చేసుకోవాలిఏదైనా అనుమానం ఉంటే వెంటనే సైబర్ క్రైమ్‌కు సమాచారమివ్వాలిస్మార్ట్‌ఫోన్ వాడకం పెరిగినకొద్దీ ఇలాంటి మోసాలు మరింత చాకచక్యంగా జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు.డిజిటల్ భద్రత ఇప్పుడు వ్యక్తిగత భద్రతంతే కీలకమయింది చిన్న అజాగ్రత్త పెద్ద నష్టానికి దారి తీస్తుందని సజ్జనార్ హెచ్చరికలు గుర్తు చేస్తున్నాయి.

# దిగంబర రావు మృతి విద్యా రంగానికి తీరని లోటు



**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 21(డీడీ9 వార్త) :** మాత ృశ్రీ విద్యాసంస్థల అధినేత శ్రీగిరి దిగంబర రావు అకాల మ ృతి పట్ల బోధన్ పట్టణ ప్రైవేటు పాఠశాలల, కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. వారి మరణం బోధన్ విద్యా రంగానికి పూడ్చలేని లోటు అని అసోసియేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో దిగంబర రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. దిగంబర రావు విద్యా రంగంలో ఎంతో మందికి సూర్తిగా నిలిచారని, ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శిగా ఉన్నారని కొనియాడారు. అయన మమ్మల్ని వదిలి అనంత లోకాలకు వెళ్లడం అత్యంత బాధాకరమని, బోధన్ విద్యా వ్యవస్థలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. ఒక మంచి విద్యావేత్తను, తోటి సహచరుడిని కోల్పోవడం మా అందరికీ తీరని లోటు అని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల, కళాశాలల అసోసియేషన్ సభ్యులు, వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంతాపాన్ని ప్రకటించారు.

# జాడి జమాల్‌పూర్ రైతుల చరిత్ర గ్రంథం ఆవిష్కరణ



**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 21(డీడీ9 వార్త) :** ఒక ఊరి చరిత్ర అంటే రాజుల కథలు మాత్రమే కాదు.. ఆ మట్టిని నమ్ముకున్న రైతుల కష్టార్జితం కూడా అని నిరూపించారు సాలూర మండలం జాడి జమాల్‌పూర్ గ్రామానికి చెందిన ఓ రచయిత. తన స్వగ్రామ రైతుల జీవన పోరాటాలను, వ్యవసాయ సంప్రదాయాలను వివరిస్తూ ఆయన రచించిన గ్రంథాన్ని ఆదివారం గ్రామస్తుల సమక్షంలో ఆవిష్కరించి, గ్రామానికే అంకితం చేశారు. పూర్వీకుల వ్యవసాయ పద్ధతులు, నేలతల్లిని నమ్ముకుని వారు చేసిన పోరాటాలు, గ్రామ అభివ ృద్ధిలో రైతుల పాత్రను భవిష్యత్తు తరాలకు తెలియజేయాలనే లక్ష్యంతో ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు రచయిత తెలిపారు. కేవలం సాగు విశేషాలే కాకుండా, గ్రామ పరిణామ క్రమాన్ని, సామాజిక మార్పులను ఈ గ్రంథంలో కళ్లకు కట్టారు. పుస్తకావిష్కరణ సందరరేగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ.. ఇది తమ గ్రామానికి ఒక విలువైన చారిత్రక పత్రం వంటిదని కొనియాడారు. మా తాతముత్తాతల కష్టాన్ని, మా ఊరి గొప్పతనాన్ని అక్షర రూపంలో భద్రపరచడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఒక సాధారణ పల్లెటూరి రైతుల చరిత్ర గ్రంథస్థం కావడం సామాజిక విశ్లేషకులను సైతం ఆకర్షిస్తోంది. కార్యక్రమంలోగ్రామ పెద్దలు, యువత, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రచయితను సత్కరించారు.

# అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పనులు పూర్తి చేయాలనీ పార్లమెంట్ వేదికగా కోరిన ఎంపీ జి నగేష్.




**బజార్ హత్నూర్, డిసెంబర్ 21(డిడి9వార్త ):-**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ పార్లమెంట్ శీతాకాల సమావేశంలలో భాగంగా తన వంతు రాగానే తెలంగాణ లోని రైల్వే విభాగంకు సంబందించిన సమస్యనులేవనేత్తారు.తెలంగాణ రాష్టంలో 40 అమ ృత్ భారత్ రైల్వే స్టేషన్ల పనులలో 4 మాత్రమే ఇప్పటివరకు పూర్తి అయినవి అని అన్నారు. తాను ప్రాతినిత్యం వహిస్తున్న ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లోని ఆదిలాబాద్ రైల్వే పనులు అట్లే దక్షిణభారత దేశంలో ఉన్న ఏకైక పురాతన పుణ్య క్షేత్రం బాసర శ్రీ సరస్వతీ అమ్మ వారు మహాభారత సంస ృత రచయిత వ్యాసుల వారిచే స్వయంగా ప్రతిష్టాపన చేయబడిన ఈ క్షేత్రానికి భారత దేశం నలుమూలల నుంచి, దేశ, విదేశాలనుంచి నిత్యం భక్తులు వచ్చి అమ్మ దీవెనలు పొందుతూ ఉంటారు.ఇలాంటి పుణ్య క్షేత్రం ఉన్న ప్రాంతంలో రైల్వేస్టేషన్ అమ ృత్ భారత్లో భాగంగా ఇంకా ముందుకు పోలేదన్న విషయం ఎంపీ నగేష్ పార్లమెంట్ సభ ముందుఉంచారు. దీనికి సంబందించిన రైల్వే శాఖ మంత్రి సమాధానంఇచ్చారు. పనులను పూర్తి చేయనున్నామన్నారు.

# భీమ్‌గల్ తహశీల్దార్ కార్యాలయం తరలించాలి



**బోధన్, నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 21(డీడీ9 వార్త) :** భీమ్‌గల్ పట్టణానికి దూరంగా ఉన్న తహశీల్దార్ కార్యాలయాన్ని తక్షణమే పట్టణ కేంద్రంలోకి మార్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఆరే రవీందర్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ కార్యాలయం ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్ల పడుతున్న ఇబ్బందులను ఏకరువు పెట్టారు. ప్రస్తుత తహశీల్దార్ కార్యాలయం పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో వాగుగడ్డ సమీపంలో ఉందని, ఇది అటవీ ప్రాంతాన్ని తలపిస్తోందని రవీందర్ విమర్శించారు. మండలంలోని 27 గ్రామ పంచాయతీల ప్రజలు తమ రెవెన్యూ అవసరాల కోసం ప్రతిరోజూ ఇక్కడికి వస్తుంటారని, సరైన రవాణా సౌకర్యం, రోడ్డు మార్గం లేక మహిళలు, వ ృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నా , అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రజల కష్టాలను ద ృష్టిలో ఉంచుకుని వారం రోజుల్లోగా కార్యాలయాన్ని పట్టణంలోని అనువైన ప్రదేశానికి తరలించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున 'పోరుబాట' కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వ మెడలు వంచైనా సరే కార్యాలయాన్ని ప్రజలకు చేరువ చేస్తామని, ఇందుకోసం కార్యకర్తలందరూ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# ఎడపల్లి రైల్వే స్టేషన్ పునరుద్ధరణ కోసం 'ఒకరోజు దీక్ష

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 21(డీడీ9 వార్త) :**
దశాబ్దాల చరిత్ర కలిగిన ఎడపల్లి రైల్వే స్టేషన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఒకరోజు దీక్ష నిర్వహించారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంత ప్రయాణికులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ నాయకులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు పుట్టి నడిపి నాగన్న మాట్లాడుతూ.. నైజాం సర్కారు ఎంతో దూరద ృష్టితో నిర్మించిన ఎడపల్లి స్టేషన్, వేలాది మంది ప్రజల రవాణాకు కీలకంగా ఉండేదని గుర్తు చేశారు. పట్టాల మార్పిడి పనుల నిమిత్తం కేవలం నెల రోజులు మాత్రమే మూసివేస్తున్నామని నమ్మబలికిన రైల్వే అధికారులు, ఆ తర్వాత స్టేషన్‌ను శాశ్వతంగా విస్మరించడం ప్రయాణికులను వంచించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబం, ఏఆర్పీ, రామన్ పల్లి, మంగళ పాడ్, ఎడపల్లి, ధర్మారం వంటి అనేక గ్రామాల ప్రజలకు ఈ స్టేషన్ అందుబాటులో ఉండేదని, ప్రస్తుతం వారంతా రైలెక్కాలంటే మైళ్ల



దూరం ప్రయాణించి నిజామాబాద్‌కో లేదా బోధన్‌కో వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తహసీల్దార్, ఆర్డీఓ మరియు రైల్వే ఉన్నతాధికారులకు అనేక విన్నపాలు అందజేసినా, 'అతిలేదు.. గతిలేదు' అన్న చందంగా అధికారుల తీరు ఉందని మండిపడ్డారు. జాతీయ రహదారికి సమీపంలో ఉన్న ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తే హైదరాబాద్, నిజామాబాద్, తిరుపతి వంటి ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ఈ విషయంలో నిజామాబాద్ ఎంపీ అరవింద్, స్థానిక శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డిలు ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ ఒకరోజు దీక్ష కేవలం ఆరంభం మాత్రమేనని, ప్రభుత్వం స్పందించకపోతే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలను కలుపుకుని ఐక్య ఉద్యమాన్ని ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ నాయకులు శ్రీపతి మల్లేశు, కాష రవి, సుదర్శన్, కొండ్రా లక్ష్మణ్, సిద్ధ పోశెట్టి తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# తిరుమలతిరుపతి దేవస్థానం రాయితీ పై ఆలయంలకు మైక్ సెట్,గొడుగులు,శేషవస్త్రం,రాతి పంచలోహవిగ్రహాలు.

**బజార్ హత్నూర్, డిసెంబర్ 21(డిడి9వార్త):-**
హైందవ సంస్థ అయిన తిరుమల తిరుపతి దేవస్థానములు సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా హిందువుల ఆలయాలకు మైక్ సెట్, గొడుగులు, శేషవస్త్రం, రాతి మరియు పంచలోహ విగ్రహాలను రాయితీపై అందిస్తుంది.నిబంధనలకు అనుగుణంగా డిడితో పాటు పూర్తి చేసిన దరఖాస్తులను కార్యనిర్వహణాధికారి, టిటిడి పరిపాలనా భవనం, కె.టి.రోడ్డు, తిరుపతి అనే చిరునామాకు పంపాలి. ఇతర వివరాలకు 0877-2264276 అనేనంబరులోసంప్రదించవలసిందిగా టీ టీ డి ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఒక ఉత్తర్వు విడుదల చేశారు.

**మైక్ సెట్:**
- మైక్ సెట్ కొనుగోలుకు అయ్యే ఖర్చు రూ.25,000లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ఎస్ సి, ఎస్ టి లకు 90% రాయితీ మినహాయించి రూ.2,500/- డి.డి. తీసి పంపించాల్సి ఉంటుంది. ఇతరులకు 50% రాయితీ మినహాయించి రూ. 12,500/- చెల్లించాల్సి ఉంటుంది.
- ఇందుకోసం ఆలయ కమిటీ దరఖాస్తు పత్రం, సంబంధిత ప్రాంతంలోని తహశీల్దార్ / దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ నుండి సిఫార్సు లేఖ, ఆలయ ఫొటో, ఆలయ కరెంట్ బిల్లు, దరఖాస్తుదారు ఆధార్ కార్డును జత చేయాలి.

**గొడుగులు :**
హిందూ దేవాలయాలకు కేటగిరీలతో సంబంధం లేకుండా అర్హులైన దరఖాస్తుదారులకు రూ.14,500 విలువ చేసే గొడుగులను 50 % రాయితీతో రూ.7,250 లకే టిటిడి అందిస్తుంది. ఇందుకోసం ఆలయ కమిటీ దరఖాస్తు పత్రం, సంబంధిత ప్రాంతంలోని తహశీల్దార్ / దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ తో సదరు శాఖ సిఫార్సు లేఖ, దరఖాస్తుదారు ఆధార్ కార్డ్, ఆలయ ఫొటోను జత చేసి దరఖాస్తు చేయాలి. సదరు పత్రాలతోపాటు రాయితీ మినహాయించి రూ. 7,250/- లకు డి.డిను జత చేసి పంపాలి.

**శేష వస్త్రం :**
హిందూ దేవాలయాలకు ఉచితంగా శేష వస్త్రాన్ని టిటిడి ఉచితంగా అందిస్తోంది. ఇందుకోసం ఆలయ అభ్యర్థన లేఖను కార్యనిర్వాణాధికారి, తిరుపతి పేరుతో దరఖాస్తు చేయాలి. సంబంధిత ప్రాంతంలోని తహశీల్దార్ / అసిస్టెంట్ కమిషనర్, ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నుండి సిఫార్సు లేఖ, దరఖాస్తు దారు ఆధార్ కార్డు, ఆలయ ఫోటోను జత చేయాలి.

**రాతి %ఐ% పంచలోహ విగ్రహాలు**
శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ పద్మావతీ అమ్మవారి రాతి విగ్రహాలను 5 అడుగులు, అంతకంటే తక్కువ ఎత్తులో ఉన్న విగ్రహాలను ఉచితంగా అందిస్తారు. మిగిలిన దేవతా విగ్రహాలకు 75 శాతం సబ్సిడీపై కేవలం 25% ధరను చెల్లిస్తే వివిధ వర్గాల వారికి అందిస్తారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి ఉచితంగా రాతి విగ్రహాలను అందిస్తారు.
పంచలోహ విగ్రహాలను ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి 90% సబ్సిడీతో, ఇతర వర్గాల వారికి 75% సబ్సిడీతో అందిస్తారు. - దేవతా మూర్తుల రాతి మరియు పంచలోహల విగ్రహాల పేర్లు, కొలతలతో కార్యనిర్వహణాధికారి, టిటిడి వారికి ఆలయ అభ్యర్థన లేఖ పంపించాలి.
- దరఖాస్తుదారులు ఖచ్చితంగా స్థానిక తహసీల్దార్ / అసిస్టెంట్ కమీషనర్ నుండి సదరు ఎండోమెంట్ శాఖ తాజా సిఫార్సు లేఖ, ఆలయ బ్లూ ఫ్రింట్ ను ఏ4 సైజ్ లో మరియు అవసరమైన విగ్రహాల డ్రాయింగ్ , ఒరిజినల్ ఆలయ ఫోటో, దరఖాస్తుదారు ఆధార్ కార్డును జత చేయాలి.
- ఎం.ఈ.వో లేదా డీఈవో లతో ఆమోదం పొందిన విద్యా సంస్థలకు సరస్వతీ దేవీ రాతి విగ్రహాన్ని 50% సబ్సిడీతో టిటిడి అందిస్తోంది. - మఠాలు, ట్రస్ట్ లకు, ఆశ్రమాలకు వివిధ దేవతామూర్తుల విగ్రహాలను 50% రాయితీతో అందిస్తారు.

# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నల్ల కిషన్ రెడ్డి ఎన్నిక

**నిజామాబాద్, డిసెంబర్ 21(డీడీ9 వార్త) :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఇందూరు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ ముగిసింది. విభాగ్ ఎన్నికల అధికారి శ్రీనివాస్, జిల్లా ఎన్నికల అధికారి రామక ృషా?రెడ్డి ఈ వివరాలను అధికారికంగా వెల్లడించారు. అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా నల్ల కిషన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా డింగరి మధుసూదనాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి నూతన కార్యవర్గం క ృషి చేయాలని ఈ సందరరేగా నిర?యించారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బాధ్యుడు జోనల్ ఇన్?ఛార్జి



రవీంద్రనాథ్ ఆర్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణలో టీపీయూఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఉపాధ్యాయులకు అండగా ఉండాలని కోరారు. నూతన కార్యవర్గాన్ని తోటి ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కీర్తి సుదర్శన్, ఆర్లగడ్డ రాఘవేందర్, శంకర్, మధుసూదన్, బద్రీనాథ్, క ృష?వేణి మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పేదల 'ఉపాధి'పై కేంద్రం కుట్ర : నిరసన గళమెత్తిన కాంగ్రెస్

**- గాంధీ పేరు తొలగించడంపై విస్మయం.. గాంధీ చౌక్‌లో ధర్నా**

**నిజామాబాద్, డిసెంబర్ 21(డీడీ9 వార్త) :**
గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది మందికి ఉపాధినిస్తున్న 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని' నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపించారు. పథకం పేరు నుంచి గాంధీ పేరును తొలగించి, 'వికసిత భారత్ - జీరామ్ జీ' గా మార్చడాన్ని నిరసిస్తూ ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు నగర, జిల్లా కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహం ఎదుట టెంట్ వేసుకుని బైఠాయించారు. ఈ సందరరేగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, నగర అధ్యక్షుడు బొబ్బిలి రామక ృష? మాట్లాడుతూ.. యూపీఏ హయాంలో సోనియా గాంధీ గారు పట్టుబట్టి తెచ్చిన ఈ పథకం దేశంలో కోట్లాది మంది పేదలకు కొంగుబంగారంలా మారిందన్నారు. అలాంటి పథకం పేరు మార్చడం ద్వారా గాంధీజీ ఆశయాలను అవమానించడమే కాకుండా, పథకాన్ని క్రమంగా ఎత్తివేసేందుకు కేంద్రం అడుగులు వేస్తోందని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకంలో మహిళల వాటా




అధికంగా ఉందని, ఇప్పుడు నిధులు తగ్గించడం లేదా పథకాన్ని బలహీనపరచడం వల్ల గ్రామీణ మహిళల జీవనోపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ కక్షతోనే దేశం గర్వించే పథకాల పేర్లను మార్చుతున్నారని విమర్శించారు. తెలంగాణలో సుమారు 53 లక్షల మంది జాబ్ కార్డ్ హోల్డర్లు ఉన్నారని, కేంద్ర నిర?యం వల్ల వారందరూ ఇబ్బందుల్లో పడతారని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో గ్రామాల నుంచి ఢిల్లీ వరకు పోరాటాన్ని ఉధ ృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ నిరసనలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార కార్పొరేషన్ ఛైర్మన్ మా నాల మోహన్ రెడ్డి, నుడా ఛైర్మన్ కేశ వేణు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, సీని యర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

